# అశరీరి స్థితి - 3

**1. స్వమానము** – నేను స్వదర్శన చక్రధారిని.

**శివ భగవానువాచ –**

– మీరు స్వదర్శన చక్రాన్ని తిప్పినప్పుడు పూర్తి విశ్వానికి సుఖపు వైబ్రేషన్లు లభిస్తాయి.

– స్వదర్శన చక్రాన్ని తిప్పడం వలన పాప కర్మలు నష్టమవుతాయి మరియు మాయ దగ్గరకు రాదు.

## 2. యోగాభ్యాసం –

1. నేను స్వదర్శన చక్రధారిని... స్వదర్శన చక్రాన్ని తిప్పుతూ పూర్తి చక్రంలోని తమ పాత్రను చూసుకోండి... ఒక శరీరాన్ని విడిచి మరో శరీరాన్ని ఎలా విడిచిపెట్టారు... ఒకసారి స్త్రీ, మరోసారి పురుషునిలా... ఒకసారి ఉత్తరం వైపు ఉంటే మీరు మరోసారి దక్షిణం వైపు ఉన్నారు... తమ 84 జన్మల మాలను చూడండి... దీనిని లోతుగా అభ్యాసము మరియు అనుభవము చెయ్యండి...
2. **‘ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి’** – మన ప్రియమైన మన్‌మోహిని దీదీగారు ఇంటికి వెళ్ళాలి అన్న పాటనే పాడేవారు... పదేపదే వారు, ‘ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి’ అన్న మాటనే గుర్తు తెప్పించేవారు... స్వదర్శన చక్రాన్ని తిప్పుతూ మనం కూడా ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి అన్న పాటనే పాడుదాము... ఆత్మగా అయ్యి పైకి వెళ్ళడము మరియు తిరిగి సత్యయుగంలోకి వచ్చే అభ్యాసము చేద్దాం...
3. నేను ఆత్మను భృకుటి సింహాసనంపై విరాజమానమై ఉన్నాను... నానుండి దివ్య ప్రకాశము నలువైపులకు వ్యాపిస్తుంది... మన స్వ స్వరూపంపై ధ్యాయాన్ని ఏకాగ్రం చేసి తర్వాత పరంధామంలోని మహాజ్యోతిపై కూడా ఏకాగ్రం చేద్దాం...

## 3. ధారణ - స్వదర్శన మరియు స్వచింతన

– జన్మజన్మలు మనం పరదర్శన మరియు పరచింతన చేస్తూ వచ్చాము, అందుకు ఫలితంగా క్రిందికే పడుతూ వచ్చాము. దీనివలన మన కళ–కాయము అన్నీ నష్టమయ్యాయి. మనం దీనులుగా, హీనులుగా అయ్యాము. ఇప్పుడు కూడా మనం ఇదే చేస్తూ ఉంటే మరింత రసాతలంలోకి వెళ్ళిపోతాము. ఇప్పుడు ఉన్నది సంగమ అమూల్య సమయము, స్వదర్శనము మరియు స్వచింతన చేసుకునే సమయము. దీని వలననే మనం ఆధ్యాత్మ శిఖరాలను చేరుకోగలము మరియు స్వర్గంలో శ్రేష్ఠ పదవిని పొందగలము.

## 4. చింతన -

– స్వ దర్శన మరియు స్వ చింతన యొక్క అవసరము మరియు మహత్వము ఏమిటి?

– పరచింతన మరియు పరదర్శన వలన నష్టాలు ఏమిటి?

– స్వదర్శన చక్రాన్ని ఎలా తిప్పాలి? దీనిపై ఒక కామెంట్రీని వ్రాయండి.

**5. కర్మయోగుల కొరకు –** ప్రియమైన కర్మయోగుల్లారా! బాప్‌దాదా మహావాక్యాలు, “స్వదర్శన చక్రధారులే చక్రవర్తి మహారాజు–మహారాణి అవుతారు.” ఎంతటి లోతైన మహావాక్యము! దీనితోటే మనకు స్వదర్శన చక్రాన్ని తిప్పడంలోని మహత్వం అర్థమవుతుంది. మరి ఈ సారి మనం దీనిని లోతుగా అనుభవాన్ని తప్పక చేద్దాము.